నిరుపేద విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 22: నగునూర్‌కు చెందిన నిరుపేద ముస్లిం మైనార్టీ కుటుంబానికి చెందిన ఎండీ ముజీబుర్రహ్మన్ కూతురు ఎండీ ఆయుషమైజబీన్‌కు ఎంబీబీఎస్‌లో ప్రీ సీటు సాధించింది. నీట్ పరీక్ష రాసిన ఎండీ ఆయుషమైజబీన్ 530మార్కులతో ఏ కేటగిరిలో ఎంబీబీఎస్‌లో మొట్టమొదటిసారి నగునూర్ స్థానిక విద్యార్థిగా గుర్తింపు తెచ్చుకొని ప్రతిమ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

పట్టణ అభివృద్ధే ధ్యేయం

జమ్మికుంట, అక్టోబర్22: పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం పని చేస్తున్నదని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ల పెల్లి రాజేశ్వర్‌రావు స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 13, 25 వార్డుల్లో రూ.5లక్షల చొప్పున డ్రైనేజీ నిర్మాణ పనులను కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, మాధవి-శివశంకర్‌తో కలిసి ప్రారంభించారు.

ఉద్యోగుల సరెండర్

కార్పొరేషన్, అక్టోబర్ 22: ఔట్ సోర్సింగ్ పద్ధతిపై పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు హమీద్, సాయిశివనును వారధికే సరెండర్ చేస్తూ కనగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బజ్‌పాయ్ మంగళవారం ఉత్తర్వుల జారీ చేశారు. నెల రోజులకు పైగా విధులకు హాజరు కాకపోవడంతో సరెండర్ చేశారు.

మేధో సంపత్తి దినోత్సవం

కమాన్‌చౌరస్తా, అక్టోబర్22: పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం జాతీయ మేధో సంపత్తి దినోత్సవాన్ని జరుపుకొన్నారు. తివారీ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ గ్రూప్ హెడ్ డాక్టర్ నితిన్, ఐపీఆర్ లైసెన్సింగ్ ఎగ్జిక్యుటివ్ నిధి చద్దా పలు విషయాలపై విద్యార్థులకు ఆన్‌లైన్ అవగాహన కల్పించారు. ఇక్కడ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు, హెచ్ఎం గోపీకృష్ణ, డైరెక్టర్ హన్మంతరావు, ఐపీఆర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లలిత్‌మోహన్ సాహు, సమన్వయకర్తలు, తదితరులు ఉన్నారు.

అకాల వర్షం..

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 22: అకాల వర్షాలు అన్నదాతలను ఆగమాగం చేస్తున్నాయి. మంగళవారం రాత్రి పలు గ్రామాల్లో వర్షం పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవగా, కోతకు వచ్చిన పంట నేలవాలింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, Aaluri Krishnaveni D/o. Aaluri Kishan Reddy, (Old Name) H.No.1-78/1, Gopalraopally, Tadoor, Thangallapally Mandal Rajanna Sircilla Dist. My Father Surname was Changed Aaluri Krishnaveni D/o. ALOORI KISHAN REDDY (New Name)

NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

గంగుల తల్లి మృతికి సంతాపం

● అనారోగ్యంతో తల్లి నర్సమ్మ మృతి ● నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

గంగుల నర్సమ్మ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర, మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు

కార్పొరేషన్, అక్టోబర్ 22: కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాతృమూర్తి నర్సమ్మ(85) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆమె పార్థివదేహానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు నివాళులర్పించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

డీఏ విడుదల చేయాలి

కలెక్టరేట్, అక్టోబర్ 22: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కరువుభత్యం సత్వరమే విడుదల చేయాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మోసం అంజయ్య, కార్యదర్శి దామెర మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తే, తమ ఆశలపై నీళ్లు చల్లేలా పాలన సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీ శ్రీహరిరెడ్డి, జిల్లా కోశాధికారి బీ నరేందర్, అసోసియేట్ అధ్యక్షుడు రాచ ఆనంద్, ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి అంజయ్య, రాంచందర్‌రావు, శ్రీధర్‌రావు, బీరయ్య, శంషొద్దీన్, బీ రాంచంద్రం, నాగమోహన్, ఎల్లారెడ్డి, ఆర్ మల్లయ్య ఉన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 22: నగునూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనంబర్ 669లో అక్రమ కట్టడాలను అధికారులు కూ ల్చివేశారు. సర్వే నంబర్ 669లో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఒకరు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మంగళవారం కలె క్టర్ ఆదేశాల మేరకు జీపీ కార్యదర్శి లచ్చయ్య సిబ్బందితో వెళ్లి అక్రమ కట్టడాలను కూల్చివేశారు.

జిల్లా గ్రంథాలయాన్ని అత్యుత్తమంగా మారుస్తా

కొత్తపల్లి, అక్టోబర్22: జిల్లాలోని కేంద్ర గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమంగా మారుస్తానని సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్ కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా మంగళవారం అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలోని గ్రంథాలయల పరిస్థితి, వాటి పురోగతి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సరిత, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అనిత, అసిస్టెంట్ ఇంజినీర్ ప్రదీప్ ఉన్నారు. అంతకుముందు గ్రంథాలయ ఆవరణలో కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్‌ని వారి కార్యాలయా ల్లో మర్యాదపూర్వకంగా కలిశారు.

పంట ఉత్పత్తుల్లో నాణ్యతపై దృష్టిసారించాలి

● ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

శంకరపట్నం: మొలంగూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 22: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటల ఉత్పత్తుల్లో నాణ్యతపై దృష్టిసారించాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. మంగళవారం ఆయన కొత్తపల్లి, నల్లగొండ, మక్తపల్లి, పర్లపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగొలు కేంద్రాలను ప్రారంభించి, మాట్లాడారు. ధాన్యాన్ని కేంద్రాలకు తరలించడానికి ముందే తాలు, మట్టి పెళ్లలు లేకుండా చూసుకోవాలన్నారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ అలువాల కోటి, పోరండ్ల సింగిల్‌విండో డైరెక్టర్ గోపు మల్లారెడ్డి, నాయకులు గోగూరి నర్సింహారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, నోముల అనిల్, శ్రీనివాస్, ఎస్ కొండల్‌రావు, జీ తిరుపతి, పెంట వినోద్ ఉన్నారు.

శంకరపట్నం, అక్టోబర్ 22: తాడికల్, మొలంగూర్, గద్దపాక, కొత్తగట్టు గ్రామాలతోపాటు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. గద్దపాక, కేశవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలల మైదానాల్లో ఓపెన్ జిమ్ సెంటర్ పనులకు భూమి పూజ చేశారు. ఆయా కార్యక్రమాలలో సింగిల్‌విండో చైర్మన్లు కేతిరి మధూకర్‌రెడ్డి, పొద్దుటూరి సంజీవరెడ్డి, గుర్రాల తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బసవయ్య, నాయకులు తిరుపతిగౌడ్, బండారి తిరుపతి, చంద్రమౌళి, హిసామొద్దీన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే సత్యం

గంగాధర, అక్టోబర్ 21: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర సింగిల్‌విండో ఆధ్వర్యంలో మధురానగర్, మంగపేట, నారాయణపూర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఇక్కడ సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలగౌడ్, ఏఎంసీ చైర్మన్ జాగిరపు రజితాశ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్లు వేముల భాస్కర్, తోట కరుణాకర్, డైరెక్టర్లు ఆకుల అంజయ్య, బెజ్జంకి కళ్యాణ్, జారతి జమున సత్తయ్య, పొన్నం రాములు, బాబు మల్లేశం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు గుజ్జుల బాపురెడ్డి, వేముల అంజి, గడ్డం అంజయ్య, పెంచాల చందు, బూరుగు గంగన్న, రుద్ర మల్లేశం, బైరిశెట్టి సంపత్ ఉన్నారు.

రామడుగు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పీఏసీఎస్ చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు

రామడుగు, అక్టోబర్ 22: మండల కేంద్రంతోపాటు గోపాల్‌రావుపేట వ్యవసాయమార్కెట్, గుండి, చిప్పకుర్తిలో కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం రామడుగు రైతు వేదిక వద్ద పలు గ్రామాలకు చెందిన 62మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ కొక్కెరకుంట విండో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, గోపాల్‌రావుపేట ఏఎంసీ చైర్‌పర్సన్ బొమ్మరవేని తిరుమల, వైస్ చైర్మన్ పిండి సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్లు, రైతులు ఉన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్22: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే నిరుద్యోగులతోపాటు ఉద్యోగుల సమస్యల సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి, టీజీఎఫ్ ఫౌండర్ డాక్టర్ బండారి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం హుజూరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో వాకర్స్ క్లబ్ సభ్యులతో మాట్లాడారు. పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవాన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

వీణవంక, అక్టోబర్ 22: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా హార్టికల్చర్ అధికారి కమలాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఇక్కడ లోహియా కంపెనీ సీఈవో సిద్ధాంత్, హుజూరాబాద్ హార్టికల్చర్ అధికారి మంజువాణి, ఏవో గణేశ్, ఏఈవోలు సంగీత, గౌతమి ఉన్నారు.

నటనలో ఉచిత శిక్షణ

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 22: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలను నాటక, సినిమా, సీరియల్స్, షార్ట్‌ఫిల్మ్‌రంగాల్లో ప్రోత్సహించడానికి మాస్క్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నవంబర్ 10నుంచి ఎనిమిది ఆదివారాలు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దేశాయ్ ప్రపుల్‌దేశాయ్, తెలంగాణ షార్ట్ ఫిలీం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అయిలు రమేశ్ ఆధ్వర్యంలో శిక్షణకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఆసక్తిగల విద్యార్థులు నవంబర్ 5లోగా నంబర్లను (88015 65909, 94402 15199) సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని మాస్క్ ఇనిస్టిట్యూట్ చైర్మన్, యాక్టింగ్ కోచ్ అనసూరి భూనాథచారి తెలిపారు. ఇక్కడ మాస్క్ కోఆర్డినేటర్ వంగల శ్రీధర్, తదితరులు ఉన్నారు.

వందశాతం వసూళ్లు చేయాలి

కార్పొరేషన్, అక్టోబర్ 22: నగరంలోని వ్యాపార సంస్థల నుంచి వంద శాతం ట్రేడ్ లైసెన్సులను వసూళ్లు చేయాలని నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ సూచించారు. మంగళవారం ట్రేడ్ లైసెన్స్‌ల వసూళ్లను పరిశీలించారు. ప్రతి వ్యాపార సంస్థ మేజర్‌మెంట్ ప్రకారం ట్రేడ్ లైసెన్స్ ఫీజులను నిర్ణయించి 25శాతం అపరాధ రుసుమును వసూలు చేయాలని సూచించారు.

ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

కొత్తపల్లి, అక్టోబర్ 22: ఎస్‌జీఎఫ్ అండర్-19 రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ప్రారంభమయ్యాయి. ఎస్‌జీఫ్ కార్యదర్శి మధుజాన్సన్‌తో కలిసి అండర్-19విభాగంలో చెస్, వాలీబాల్, జూడో, ఉషు పోటీలను విద్యా సంస్థల అధినేత డా వీ నరేందర్‌రెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. ఇక్కడ పీడీలు సరిత, సుష్మ, రాజశేఖర్, చందు, నారాయణ, విష్ణు, జూడో అఫిషియల్స్ ఎల్వీ రమణ, సీ మహేందర్, ఎం శ్రీధర్, సాయి చందర్, సాయిరామ్‌యాదవ్, శ్యామ్, యోగా అఫిషియల్స్ వీ కిష్టయ్య, రామకృష్ణ, స్వరూపచారి, ప్రవీణ్, ఉషు అఫిషియల్స్, విద్యాసాగర్, విక్రమ్, శ్రీనివాస్, వాలీబాల్ అఫిషియల్స్ శ్రీనివాస్, సతీశ్, అశోక్, అనుల్రెడ్డి, చెస్ అఫిషియల్స్ అనూప్ కుమార్, సుజన్, కే అరుణ్, ఆర్ రేవిక్, నితన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వైరాగ్యంకు సాహితీ సేవారత్న పురస్కారం

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 22: ఆదికవి మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో కరీంనగర్‌కు చెందిన కవి, భవానీ సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్‌కు సాహితీ సేవారత్న బిరుదుతోపాటు పురస్కారం ప్రకటించారు. ఈ మేరకు సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ వీడీ రాజగోపాల్, అధ్యక్షుడు డాక్టర్ వీఎస్ రావు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయండి

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 22: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో గల ఠాగూర్ ఆడిటోరియంలో ఈ నెల 24న నిర్వహించే పీడీఎస్‌యూ 50వసంతాల స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణాప్రతాప్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సమావేశం నిర్వహించారు. స్వర్ణోత్సవ సభకు విద్యార్థులు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ రవితేజ, బాబు, ఎండీ అస్లాం, శ్రీను ఉన్నారు.

ప్రశ్నార్థకంగా మత్స్యకారుల భవిష్యత్

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 22: ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేపపిల్లల పంపిణీ లేక మత్స్యకారుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ఆవేదన చెందారు. మంగళవారం హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ, జూలైలో చేయాల్సిన చేపపిల్లల పంపిణీ అక్టోబర్ వచ్చినా జరగలేదన్నారు. అక్కడక్కడ పంపిణీ చేసినా.. అవి నాసిరకం పిల్లలని తెలిపారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో మత్స్యకారులు అమోఘమైన మత్స్య సంపద చూశారని, కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించిందని వాపోయారు.

పరిశుభ్రంగా ఉంచాలి

కార్పొరేషన్, అక్టోబర్ 22: కిసాన్‌నగర్, అంబేద్కర్‌నగర్‌లోని దళిత శ్మశానవాటికలను శుభ్రం చేయాలని నగర కమిషనర్ చాహత్ బజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. దీపావళిని తమ పూర్వీకుల సమాధుల వద్ద జరుపుకొనే ఆచారాన్ని కొనసాగిస్తున్న దళితుల ఆకాంక్షలకు అనుగుణంగా శ్మశానవాటికల్లో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయాలన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌తో బీసీలకు అన్యాయం

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్22: ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌తో బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలకు పది శాతం రిజర్వేషన్లు కట్టబట్టడం రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు, జీవో నంబర్ 29ని వెంటనే రద్దు చేయాలని, గ్రూప్-1 నియామకాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలన్నారు. అనంతరం కాట్రపల్లికి చెందిన చిలుక మారి శ్రీనివాస్‌ను జిల్లా కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు అందించారు. ఇక్కడ నేతలు పంజాల రేవంత్, కూరపాటి రామచంద్రం, ఇప్పలపెల్లి చంద్రశేఖర్, ఇప్పకాయల సాగర్, రుత్విక్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే ధర్మాగ్రహ దీక్ష

రామడుగు, అక్టోబర్22: సమస్యల పరిష్కారానికే తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష చేపట్టామని రాష్ట్ర కార్యదర్శి అంబటి వేణుకుమార్ పేర్కొన్నారు. గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా తపస్ ఆధ్వర్యంలో మంగళవారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భోజన విరామంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపామన్నారు. ఇక్కడ ఇన్‌చార్జి హెచ్ఎం శైలజ, హరిప్రియ, ఉపాధ్యాయులు వనిత, మంజుల, రాజమహేందర్, చంద్రశేఖర్, అస్గర్‌అలీ, సత్యనారాయణరెడ్డి, హన్మాండ్లు, సమ్మయ్య, సుధాకర్, వీర్‌పాల్‌రెడ్డి, జయశ్రీ, రేణుక, స్వరాజ్యలక్ష్మి, జానకిదేవి ఉన్నారు.

సర్వేకు సిద్ధం కావాలి

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 22: వెనుకబడిన తరగతుల, ఎస్సీ, ఎస్టీ అభ్యున్నతి కోసం సమగ్ర సర్వే నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సిద్ధంకావాలని ఎంపీడీవో సంజీవరావు సూచించారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, జీపీ కార్యదర్శులు ఉన్నారు.

వాగేశ్వరిలో టెక్నికల్ సింపోసియం

తిమ్మాపూర్, అక్టోబర్ 22: రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా రెండు రోజుల టెక్నికల్ సింపోసియం ప్రారంభమైంది. సోమవారం ప్రాజెక్టు ప్రజెంటేషన్ నిర్వహించగా, విద్యార్థుల బృందాలు తయారు చేసిన ఇన్నోవేటివ్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. రెండోరోజు టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులను విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సందర్శించారు. ఇక్కడ హెచ్‌వోడీ వెంకట్‌రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ అరుణ్‌కుమార్, శ్రీనివాస్ ఉన్నారు

పరేడ్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్

విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న సీపీ

రాంనగర్, అక్టోబర్ 22: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయా పాఠశాల విద్యార్థులతో కలిసి కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లోఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో తుపాకుల ప్రదర్శన, పోలీస్ జాగిలాల ప్రదర్శన, సైబర్ క్రైమ్, యాంటీ నార్కోటిక్ సెల్, షీ టీమ్, ట్రాఫిక్ పోలీసుల పనితీరు, అల్లరి మూకలను చెదరగొట్టేందుకు వాడే స్మోక్‌గన్‌లు, వజ్ర వాహనాలు, కమాండ్ కంట్రోల్ వాహనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ (శాంతి భద్రతలు) ఏ లక్ష్మీనారాయణ , అడిషనల్ డీసీపీ (ఏఆర్) అనోక్ జయ్‌కుమార్, ఏసీపీలు విజయ్‌కుమార్, మాధవి, నరేందర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, శ్రీధర్‌రెడ్డి, కుమారస్వామి ఉన్నారు.

వీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నరేందర్‌రెడ్డి, తదితరులు

వీసీ ఉమేశ్‌కుమార్‌కు శుభాకాంక్షల వెల్లువ

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 22: శాతవాహన యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఉమశ్‌కుమార్‌ను అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వీ రవీందర్‌రెడ్డి, ప్రభాకర్, శాతవాహన యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక చైర్‌పర్సన్ చెన్నమల చైతన్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ జేఏసీ నాయకులు శనిగరపు అరుణ్‌కుమార్, నైతం మహేశ్, సత్యనారాయణ, రమేశ్, తిరుపతి, అనిల్, శ్రీకర్, రవి తదితరులు ఉన్నారు.

'పొట్టేల్' సినిమా యూనిట్ సందడి

కేక్ కట్ చేస్తున్న నటీనటులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 22: జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర థియేటర్‌లో 'పొట్టేల్' సినిమా యూనిట్ సభ్యులు సందడి చేశారు. అనన్య నాగళ్ల, యువ చంద్ర కృష్ణ నటీనటులుగా ప్రధాన పాత్రలు పోషిస్తున్న పొట్టేల్ సినిమా ఈ నెల 25న థియేటర్లలో విడుదల కానున్నదని, అందరూ ఆదరించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

సైదాపూర్, అక్టోబర్ 22: సోమారం మోడల్ స్కూల్ విద్యార్థి ఓ అఖిల రాష్ట్ర స్థాయి హాకీ, సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా అఖిలను ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కుమార్, ఉపాధ్యాయులు, పీడీ ఉయ్యాల విష్ణువర్ధన్ అభినందించారు.

కొత్తపల్లి, అక్టోబర్ 22: స్థానిక భగత్ నగర్‌లోని ఆద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి వై విశ్వక్సేన్ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. విశ్వక్సేన్‌ను స్కూల్ డైరెక్టర్ సొగాని అనుదీప్, ప్రిన్సిపాల్, కోచ్‌లు ప్రసన్నకృష్ణ, హరికృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

రైతులతో ఆర్డీవో సమావేశం

గంగాధర, అక్టోబర